

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శనివారం 08, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## నగరంలో వాడ వాడలా

# మంత్రి పువ్వాడ

### రూ.12 కోట్లతో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్లు మంజూరు

- రూ 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం
- 29,30 వ డివిజన్లలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

వనం నాగయ్య, కెరటం న్యూస్

వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని 29, 30వ డివిజన్‌లలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. తొలుత ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ లోకి వెళ్ళి అక్కడ సౌకర్యాలను పరిశీలించారు. పార్క్‌లో ఉన్న చేస్ బోర్డ్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి వాకర్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి డివిజన్ లోని ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా వస్తున్న త్రగునీటిని పరిశీలించారు. నీరు పుష్కలంగా వస్తున్నాయని ఆయా గృహం లోని మహిళ చెప్పడంతో మంత్రి పువ్వాడ సంతృప్తి వ్యక్తం చేశారు. డివిజన్ లో విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం, వృద్ధుల పెన్షన్లు, డ్రెయిన్లు తదితర సమస్యలపై ఆరా తీశారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట మిగతా 2లో..







### ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్

# కలిగి ఉండాలి

- నేటి నుండి సెప్టెంబర్ 23వరకు కొనసాగుతున్న నమోదు ప్రక్రియ
- సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

జులై,07 ఖమ్మం-కెరటం న్యూస్:

సమాజంలో ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాద రహిత సమాజం నిర్మించాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అనే ఉద్దేశంతో ఖమ్మం వి.డి.ఓ.స్ కాలనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. నేటి నుండి సెప్టెంబర్ 23వ తేదీ వరకు నిర్విరామంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఖమ్మం నియోజకవర్గ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య మిగతా 2లో..

### భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా

# పూర్తి చేయాలి

- వెకెన్యూ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్ మిట్టల్
- కలెక్టర్‌లు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్

జులై,07 ఖమ్మం-కెరటం న్యూస్:

జిల్లాల్లో భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ లు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్ లతో వీడియో సమావేశం నిర్వహించి జీఓ 58, 59, 76, 118 క్రింద భూ క్రమబద్దికరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్ పై ప్రిన్సిపల్ కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీఓ 59 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1459 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన మిగతా 2లో..





## నగరంలో వాడ వాడలా

# మంత్రి పువ్వాడ



(మొదటిపేజీ తరువాయి..)

సీసీ రోడ్స్, సైడు కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి అదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా లేదా అని అవ్వలను ఆరా తీశారు. ప్రతి నెల ఆసరా పెన్షన్ అందుతున్నాయని అవ్వలు నవ్వుతూ బదులిచ్చారు. కార్యక్రమం ద్వారా స్వయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా సుడా నిధులతో 30వ డివిజన్ లో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మం నగరం నేడు అద్భుతంగా ప్రజలకు అవసరమయ్యే అన్ని వసతులు కల్పించామని, ప్రతి గల్లిలో వీడీఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్స్, సీసీ డ్రెయిన్లు వేశామని అన్నారు. ఇప్పటికే పర్యటించిన డివిజన్లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇరుకు రోడ్లను గుర్తించామని, ప్రజల అభ్యర్థన మేరకు సుడా ఫండ్స్ ద్వారా రూ.12 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఆయా నిధులతో డివిజన్లలో వీడీఎఫ్ టెక్నాలజీ తో సీసీ రోడ్స్ నిర్మిస్తామన్నారు. ఇప్పటికే నిధులు రూ.50 కోట్లతో ప్రతి అన్ని డివిజన్లలో దాదాపు మూడు కిలమీటర్ల మేర సైడ్ డ్రెయిన్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ గారి పుణ్యమా అని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీరు ప్రతిరోజూ వస్తున్నాయని ఒక మహిళ చెప్పడం చాలా సంతోషం కలిగించిందన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రకాష్ నగర్ గోళ్ళపాడు ఛానల్ పై మరో పార్క్ ఎర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాకాలం వచ్చిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమల వ్యాప్తి, రోగాలు ప్రబలకుండా ఉండేందుకు ఇంట్లో పాత కూలర్లు, ప్లాస్టిక్ వస్తువు, కుండీలు, తదితర పని చేయని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవలని సూచించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో కాల్వలు, నీటి నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ పంపిణి చేశామని, ప్రజలు కూడా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు యర్ర గోపి, ధనాల శ్రీకాంత్, దోన్వాన్ సరస్వతి రవి నాయక్, ముక్కాల కమల, గజ్జెల లక్ష్మీ వెంకన్న, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, మునిసిపల్ ఇఇ క్రిష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఈ లు నవ్య జ్యోతి, స్వరూప రాణి, తహాశిల్దార్ శైలజ, నాయకులు పత్తిపాక రమేష్, మెంతుల శ్రీ శైలం, యర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, ఈశ్వర, మల్లేశం, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా

# పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

సూచించారు. జీఓ 59 క్రింద లక్ష లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని, లబ్ధిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. జీఓ 58 క్రింద గతంలో 20 వేల 668 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని దీనిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్ లకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020 కు పొడిగిస్తూ జీఓ 58, 59 ,76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జీఓ 58 కింద 1,20,357 జీఓ 59 కింద 57,661, జిఓ 76 కింద 11, 810 దరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల పూర్తి చేయాలని అన్నారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ లకు ఆయన సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం దరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఎస్.ఆర్. ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పై ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్.ఎస్.ఆర్ విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్ లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్ లు మాట్లాడుతూ, జివో 59 క్రింద డిమాండ్ చెల్లింపుకు నోటీసులు జారీ చేసినట్లు, వసూళ్లకు చర్యలు వేగవంతం చేశామన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్వో ఆర్. శిరీష, కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, తహశీల్దార్లు శైలజ, శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్

# కలిగి ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు సూచనలతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఈ అవకాశం కల్పించాలని పువ్వాడ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు అయ్యే ఖర్చు ను పువ్వాడ ఫౌండేషన్ భరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయటం చట్టరీత్యా నేరమని, ఆ జాగ్రత్త వల్ల వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని సూచించారు. సరైన అవగాహన లేకుండా వాహనాలు నడిపితే మనతో పాటు ఎదుట వారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసిన వారం అవుతామని అన్నారు. అందుకే యువతను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తున్నామన్నారు. లైసెన్స్ పొందటానికి అవసరమైన ఫీజు తానే చెల్లిస్తానని, ఎవరూ ఒక్క రూపాయి చెల్లించాల్సిన పని లేదని, ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ లైసెన్స్‌లు ఉచితంగా అందజేస్తామన్నరు. ముందు లెర్నింగ్ లైసెన్స్ ఆతరువాత పర్మినెంట్ లైసెన్స్ అందజేస్తారని, ఇక్కడ స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం రవాణా శాఖ కార్యాలయంలో ఫోటో దిగి, సంతకం చేసి మళ్ళీ మన క్యాంపు కార్యాలయంలో ఆయా లెర్నింగ్ లైసెన్స్ (ఎల్.ఎల్.ఆర్) పత్రం పొందాలని మంత్రి కోరారు. దీనితో పాటు ఇక్కడే (ఎల్ఎల్ఆర్) పొందిన యువతకు ప్రత్యేక శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామన్నారు. డ్రైవింగ్‌పై పూర్తి అవగాహన తో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ పై యువతకు అవగాహన కల్పిస్తామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, డ్రైవింగ్ రూల్స్ తెలుసుకోవాల్సిన బాధ్యత మనకు ఉందన్నారు. రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంత్రికి మాత్రమే ఉండే అధికారంతో ఫాన్సీ నంబర్ లు కేటాయించే విధంగా ఉండేదని, కానీ ప్రభుత్వంకు వచ్చే ఆదాయంను దృష్టిలో ఉంచుకుని ఫాన్సీ నంబర్ ను బెడ్స్ ద్వారా నేరుగా ప్రజలకే అందిస్తున్నామని పేర్కొన్నారు. తద్వారా రవాణా శాఖకు గత ఏడాది కేవలం ఫ్యాన్సీ నంబర్ ద్వారా రవాణాశాఖ కు 74 కోట్ల ఆదాయం వచ్చిందని, అది ఈ ఏడాది వంద కోట్లు దాటుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అనంతరం స్లాట్ బుక్ చేసుకున్న వారికి, లెర్నింగ్ లైసెన్స్ పత్రాలు మంత్రి అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అర్ టి ఓ కిషన్ రావు, జిల్లా అర్ టి ఎ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్.జె.సి కృష్ణ, కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ, మక్బూల్, మందడపు లక్ష్మి, పకాలపాటి విజయ, దండా జ్యోతి రెడ్డి, పగడాల నాగరాజు తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



■ పాలడుగు భాస్కర్(జెఏసి రాష్ట్ర అధ్యక్షులు)

చింతకాని, కెరటం న్యూస్

తమ న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 2వ రోజుకు చేరుకుం ది. ఈ సందర్భంగా జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాపితంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఐక్యంగా సమస్యల పరిష్కారం కొరకు పోరాడడం అభినందనీయమని పేర్కొన్నారు...రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి సమ్మె విరమణకు చర్యలు చేపట్టాలని,లేని పక్షంలో జేఏసి అధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని,రానున్న కాలంలో గ్రామ పంచాయతీ కార్మికుల సత్తా ఏమిటో చూపిస్తారని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు..బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. సంఘీభావం తెలిపిన వారిలో జేఏసి జిల్లా,మండల నాయకులు, శీలం.నర్సింహారావు, మడుపల్లి. గోపాలరావు, గడ్డం.రమణ, టి.రామాంజనేయులు,ఐద్వా జిల్లా నాయకురాలు ఫణీంద్ర కుమారి, ఆర్.శ్రీనివాస్ లు వున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు అమర్లపుడీ.అప్పారావు,జిల్లా కమిటీ నాయకులు వెంకటేశ్వర్లు, రాజ్కుమార్,మండల కమిటీ నాయకులు డి.కొండలు, పద్మ,కమల,నాగేశ్వరరావు,రామారావు,అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా 14,15 తేదీల్లో

# మండలాల్లో పాదయాత్రలు: టీఎస్‌యుటియఫ్

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

విద్యలో కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణలను పెంచి పోషించేదిగా ఉన్న జాతీయ విద్యావిధానం 2020 ని రద్దు చేసి భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లౌకిక, ప్రజాస్వామిక, శాస్త్రీయ విలువలతో కూడిన ప్రత్యామ్నాయ విద్యావిధానం ప్రవేశపెట్టాలని, ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు ముప్పుగా పరిణమించిన జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని రు. 7 లక్షలకు పెంచాలని. పొదుపు మొత్తాలపై ఇచ్చే పన్ను రాయితీని రు.3లక్షలకు పెంచాలని... తదితర సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టిఎఫ్ఐ) ఇచ్చిన పిలుపు మేరకు జులై 14,15 తేదీల్లో మండలాల్లో పాదయాత్రలు నిర్వహిస్తున్నామని, ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష చేపడుతున్నామని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా. దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు నాగమల్లేశ్వర రావు, పారుపల్లి. నాగేశ్వరరావు తెలియజేశారు. శుక్రవారం ఆన్లైన్‌లో జరిగిన జిల్లా విస్తృత కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, డీఈఓ, డిప్యూటీ ఇఓ, ఎంఈఓ తదితర పర్యవేక్షణాధికారుల పోస్టులను మంజూరు చేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలని, మౌలిక వసతులు కల్పించాలని, నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని, ట్రెజరీల్లో పాసై ప్రభుత్వం వద్ద నెలల తరబడి పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలని, బకాయి ఉన్న రెండు డిఎ వాయిదాలను విడుదల చేయాలని, రెండవ పిఆర్సీ కమిటీని నియమించి 1.07.2023 నుండి ఆర్థిక ప్రయోజనంతో అమలు చేయాలని, రు. 398 స్పెషల్ టీచర్ సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, అన్ని యాజమాన్యాల విద్యాసంస్థల్లోని ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గురుకుల విద్యా సంస్థలు, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ పాఠశాలలు, కెజిబివి, యుఆర్ఎస్, సింగరేణి తదితర విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యాల వారీగా దశలవారీ ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలపై జులై 17 న జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష, ఆగస్టు 5న హైదరాబాద్ లో మహాధర్నా, కెజిబివి, యుఆర్ఎస్ సమస్యలపై జులై 20 న చలో ఎస్పీడి ఆఫీస్ నిర్వహించుచున్నామని వారు తెలియజేశారు. పోరాట కార్యక్రమాలన్నింటిలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు షేక్ మహబూబ్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి.వెంకన్న, షమీ, కోశాధికారి వల్లంకొండ. రాంబాబు , షేక్. రంజాన్, రాందాస్, సురేష్ ,సుధాకర్, నరసయ్య, నిర్మలాకుమారి, రామారావు, గీత, రమేష్ ఉద్దండ్ షరీఫ్, నాగేశ్వరరావు, శ్రీకాంత్, సతీష్, నాగూర్ వలి, విజయ్ కుమార్, లక్ష్మీకుమారి,రోజా, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**డిమాండ్స్:**

1.జాతీయ విద్యా విధానం -2020 (ఎన్ ఈ పీ-2020)ని రద్దు చేయాలి.

2.జాతీయ పెన్షన్ పథకం (ఎన్ పీ ఎస్) ని రద్దు చేయాలి - పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.

3.ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని రు.7 లక్షలకు పెంచాలి. పొదుపు మొత్తాలపై ఇచ్చే రాయితీని రు.3 లక్షలకు పెంచాలి.

4.దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

5.కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి.

6.కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ తదితర తాత్కాలిక ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.

7.తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.



# సమ్మె విచ్ఛిన్నకర చర్యలు మానుకోండి

- **సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెండి**
- **పంచాయతీ కార్యదర్శులకు సిఐటియు విజ్ఞప్తి**

వనం నాగయ్య, కెరటం న్యూస్

కొందరు పంచాయతీ కార్యదర్శులు మండల జిల్లా అధికారుల ఆదేశాలు అనే పేరుతో పోటీ కార్మికులను తెచ్చి పంచాయతీ కార్మికుల యొక్క న్యాయమైన సమ్మెను విచ్చిన్నం చేయటానికి కోరుకుంటున్నారని అటువంటి విచ్ఛిన్నకరారు చర్యలు మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి విజ్ఞప్తి చేశారు పంచాయతీ కార్మికుల యొక్క శ్రమను వారి సేవలను ప్రభుత్వానికి తెలిసే విధంగా వారు సమ్మెలో ఉండటం మూలాన అభివృద్ధికి జరుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియజేసి పంచాయతీ కార్మికుల యొక్క డిమాండ్లు పరిష్కారం అయ్యే విధంగా పంచాయతీ కార్యదర్శులు మండల జిల్లా పంచాయతీ అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు రెండో రోజు సమ్మెలో సమ్మె విచ్ఛిన్నకర చర్యలకు నిరసనగా చర్ల మండల ఎంపీ ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు కార్యాలయంలో అధికారులు ఎవరు విధుల్లో లేని కారణంగా వినతి పత్రాన్ని కార్యాలయం తలుపులకు అంటించి నిరసన తెలియజేశారు పోటీ కార్మికులకు రోజుకు 1000 రూపాయలు వేతనం ఇస్తామని అధికారులు నమ్మబలుకుతున్నారని రోజుకు 1000 రూపాయలు అంటే నెలకు 30 వేల రూపాయలు జీతం ఇవ్వటానికి సిద్ధపడుతున్న అధికారులు పంచాయతీ కార్మికులు 19 వేలు వేతనం కోసం అందజేస్తుంటే ఎందుకు పరిష్కారం చేయడం లేదని ప్రశ్నించారు అమాయకుల్ని రెచ్చగొట్టి పంచాయతీ కార్మికుల యొక్క సమ్మెను విచ్చిన్నం చేయడం ద్వారా జూనియర్ పంచాయతీ కార్మికులు మండల జిల్లా పంచాయతీ అధికారులు ఏమి సాధిస్తారని సిఐటియు ప్రశ్నించింది కార్మిక కుటుంబాలు ప్రమాదంలో మరణిస్తే అనాధలవుతున్నాయని అటువంటి వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు 30 ఏళ్లుగా పని చేస్తున్నటువంటి కార్మికులకి వేతనాలు పెంచడానికి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వానికి ఎందుకు చేతులు రావడంలేదని సిఐటియు ప్రశ్నించింది సర్పంచులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా సమ్మెకు మద్దతు తెలియజేయాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది పాల్పడితే అందుకు అదే స్థాయిలో ప్రతిఘటన తప్పదని సిఐటియు హెచ్చరించింది సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది 19 వేల రూపాయలకు వేతనాలు పెంచడం కారోబార్లు బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శిగా ప్రమోషన్ ఇవ్వడం మల్టీపర్పస్ విధానం రద్దు చేయడం వంటి ప్రధానమైన సమస్యలను పరిష్కారం చేయాలని అప్పటి వరకు సమ్మె కొనసాగుతుందని సిఐటియు పేర్కొన్నది ఈ నిరసన కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ చర్ల మండల కార్యదర్శి కళ్యాణ్ నాయకులు కల్లూరి నరసింహారావు ప్రసాద్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిరుపేద, బడుగు బలహీనర్గాలకు మరియు నిరుపేద విద్యార్థులకు, నిత్యవసర సరుకులు, కూరగాయలు మరియు పుస్తకాల పంపిణీ చేయేట జరిగింది. ఖమ్మం నగరంలో ఆకాశనంటిన ధరలను దృష్టిలో పెట్టుకొని,నిరుపేద, బడుగు బలహీనవర్గాలకు తోడ్పాటు అందిస్తూ పల్లా కిరణ్ అధ్వర్యంలో సుమారు 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేయటం జరిగింది (టమాటా,కందిపప్పు, నూనెప్యాకిట్, ఉల్లిగడ్డ,పచ్చిమిర్చి, ఆలుగడ్డలు మరియు తదితర వస్తువులు ) దీనితో పాటు ఆర్థిక స్తోమతలేక చదువుకుంటున్న పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లా కిరణ్ మాట్లాడుతు,గత 17 సంవత్సరాలు గా నిరుపేద బడుగు బలహీన వర్గాలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారికి అన్ని రకాల సేవలతో తోడ్పాటు అందిస్తూ, ప్రజలలో ఉండటం జరుగుతుంది. నాన్నగారు పల్లా జాన్ రాములు అడుగుజాడల్లోలి నడుస్తూ, నా వంతు ప్రజలకు సేవ చేస్తున్నందుకు ఎంతగానో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సేవల్ని అందుకున్న ప్రజలు పల్లా కిరణ్ కుమార్ ని నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం ఎస్పీ ఆఫీస్ రోడ్ నందు పల్లా కిరణ్ నివాసం వద్ద జరిగింది.



# 13న విద్యాసంస్థల బంద్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ స్థానిక సుందరయ్య భవన్లో జిల్లాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తృప్తి కొడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సంవత్సర పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ఏళ్లు గడుస్తున్నా కూడా పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను పట్టించుకోవడంలేదని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కాళీ టీచర్ పోస్టులు లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని మధ్యాహ్నం భోజనం పథకానికి అధిక నిధులు కేటాయించాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఇబ్బందులు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు.

# 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్షా క్యాలెండర్ పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతులు మీదుగా 2023 - 24 ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఎక్సమ్ క్యాలెండర్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తున్నటు వంటి ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ బృందాన్ని అభినందించారు. అదేవిధంగా పాఠశాలలు పిల్లలు ఎగ్జామినేషన్లో పాల్గొనాలని వారి ప్రతిభను చాటాలని తెలిపారు. సంస్థ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఇండియన్ బిలియన్స్ ఒలంపియాడ్ గత 2016 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టాలెంట్ పరీక్షలను నిర్వహిస్తూ ప్రతిభను కనపరచినటువంటి విద్యార్థులను గుర్తించి వారిలో ఉన్న ప్రతిభను సమాజానికి పరిచయం చేస్తూ వారిని సర్టిఫికెట్స్ తోను బహుమతులతోనూ సత్కరించడం జరిగినదని అన్నారు. తెలుగు ఉమ్మడి రాష్ట్రాల్లో దాదాపు 2000 స్కూల్లో ఈ పోటీ పరీక్షలు నిర్వహింపగా 500 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటి జిల్లా రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలుచుకున్నారు.ఈ విద్యా సంవత్సరానికి గాను ఈ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు ఆగస్టు నెల నుంచి ప్రారంభం అవుచున్నావని తెలిపారు . ఒలింపియాడ్ పరీక్ష విద్యార్థుల ప్రతిభను వెలికితీయ్యటంలో ఎంతగానో దోహద పడుతంది. ఈ విద్య సంవత్సరం కూడా మాథ్స్ , సైన్స్ , ఇంగ్లీష్ , సైబర్ , జనరల్ నాలెడ్జ్ , పెయింటింగ్ , ఆస్ట్రోనెమి పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.

# రైతుల వెంటే నేను..

- పార్లమెంట్‌లో కొత్త రైల్వే లైన్‌పై మాట్లాడతా!
- ఖమ్మం జిల్లా బయట నుంచి లైన్ వేసుకోండి!
- రైల్వే మంత్రి దృష్టికి రైల్వే లైన్ సమస్య
- జిల్లా రైతులకు, ప్రజలకు నష్టం జరిగితే సహించను
- ఇప్పటికే జాతీయ రహదారులతో విలువైన భూములు కోల్పోయారు
- మళ్లీ ఇప్పుడు నష్టపోవడానికి సిద్ధంగా లేరు
- ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ



**న్యూఢిల్లీ / హైదరాబాద్ / ఖమ్మం జూలై 07:** ఖమ్మం జిల్లా ప్రజలకు, రైతులకు ఎంతో నష్టదాయకంగా పరిణమించిన డోర్నకల్ - మిర్యాలగూడ నూతన రైల్వే లైన్‌ను ఎట్టి పరిస్థితుల్లోను ఖమ్మం జిల్లాలో అనుమతించే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు ఎటువంటి ఉపయోగం లేని ఈ రైల్వే లైన్‌ను జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి తీసుకెళితే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఇప్పటికే సంబంధిత ఉన్నతాధికారులకు స్పష్టం చేయడం జరిగిందని నామ పేర్కొన్నారు. ఈ కొత్త రైల్వే లైన్ వల్ల ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగం, ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోను ఈ నూతన రైల్వే మార్గాన్ని జిల్లాలో అనుమతించే ప్రసక్తే లేదని ఖరా ఖండిగా మరోసారి చెప్పారు. ఈనెలలో ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ గురించి ప్రధానంగా ప్రస్తావిస్తానని నామ ఖమ్మం జిల్లాకు చెందిన అన్నదాతలకు, ప్రజలకు అభయం, భరోసా ఇచ్చారు. జిల్లా ప్రజలకు ముఖ్యంగా తన పార్లమెంట్ పరిధిలోని ఏ ఒక్క రైతుకు కానీ, ప్రజలకు కానీ ఈ కొత్త రైలు మార్గం వల్ల నష్టం జరిగితే సహించేది లేదన్నారు. ఖచ్చితంగా అడ్డుకుని తీరుతానన్నారు. ఇప్పటికే జాతీయ రహదారులు,ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు ఈ కొత్త రైలు మార్గం వల్ల అరకొరగా ఉన్న కొద్దిపాటి విలువైన భూములను కోల్పోవడానికి సిద్ధంగా లేరని చెప్పారు. రైలు మార్గం ప్రతిపాదించిన ఏరియాల్లోని భూములు ఎంతో విలువైనవని, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పేదల ఇండ్లు భూముల్లో ఉన్నాయని తెలిపారు. ఈ నూతన రైలు మార్గం వల్ల ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగానికి జరుగుతున్న నష్టం వివరాలతో పాటు ఇతర అన్ని అంశాలను పార్లమెంట్ సాక్షిగా కేంద్రం దృష్టికి తీసుకెళతానని నామ తెలిపారు. పార్లమెంట్లో ఈ అంశాన్ని లేవనెత్తడంతో పాటు సంబందిత కేంద్ర రైల్వే మంత్రిపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు చెప్పారు. తాను మొదటి నుంచి కూడా జిల్లాలో ఈ రైలు మార్గానికి వ్యతిరేకమని చెప్పారు. ఇటీవల జరిగిన దిశ కమిటీ సమావేశంలో కూడా ఈ విషయమై సంబంధింత అధికారులను పిలిపించి, మాట్లాడడం జరిగిందని, ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి ఈ నూతన రైలు మార్గాన్ని నిర్మించుకోవచ్చని తాను ఆ సమావేశంలో రైల్వే అధికారులకు స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రితోను, సంబంధిత రైల్వే ఉన్నతాధికారులతోను ఈ విషయమై చర్చించడం జరిగిందని నామ చెప్పారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని ఈ కొత్త రైల్వే లైన్ తమకు అవసరం లేదని తాను ఖరా ఖండిగా రైల్వే మంత్రికి మళ్లీ స్పష్టం చేస్తానని అన్నారు. ఈ విషయంలో రైతులు, ప్రజలు చేసే ఎటువంటి అందోళనకైనా తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారికి అండగా ఉంటానని ప్రజల అభీష్టమే తన అభిమతమని నామ నాగేశ్వరరావు వెల్లడించారు.



### వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు

## ఫేస్ యాప్‌ను మినహాయించాలని

### మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ టీఎన్జీవో వినతి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

వైద్య ఆరోగ్యశాఖ లో ని ఉద్యోగులు జిపిఎస్ ఆధారిత ఫేస్ హాజరు నమోదును ఖమ్మం జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన విధానం వల్ల ఫీల్డ్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఈ విధానం ను మినహాయింపు ఇచ్చేలా ఆదేశాలు ఇప్పించాలని కోరుతూ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్ ల అధ్యక్షతన పెద్ద ఎత్తున సహచర ఉద్యోగులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం ను అందజేశారు.అలాగే వెటర్నరీ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు బయో మెట్రిక్ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే ఈ విషయమై వైద్య శాఖ కమీషనర్ శ్వేతా మహంతి తోమాట్లాడటం జరిగిందని తెలిపారు. ఐన సమస్య పరిష్కారం కానందున వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి వైద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినారు.అనంతరం టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ మాట్లాడుతూ ఫేస్ యాప్ సమస్య ఒక ఖమ్మం జిల్లాలోనే ఉంది.ఈ విధానాన్ని తక్షణమే ఉపసంహరించాలని కోరారు.లేని పక్షంలో మేము కూడా వర్క్ టూ రూల్ ను పాటిస్తామని హెచ్చరించారు. ఉద్యోగులు కష్టపడి పనిచేయటం వల్లనే ప్రభుత్వ పథకాలు ప్రజలవద్దకు వెళ్తున్నాయని వారిని ఇబ్బంది పెట్టటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,హౌసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరుకొండ చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.మజీద్,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షురాలు సాయి శిరిణ్మయి ,రూరల్ అధ్యక్షులు వెంకటరెడ్డి ,నేలకొండపల్లి అదేక్షులు లవన్ ,జిల్లా కోశాధికారి భాగం పవన్, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి,ఇ.స్వప్న,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న,వేటర్నిటీ ఫోరమ్ జిల్లా బాద్యులు జీవన్ బాబు ,సత్యనారాయణ టి.వెంకటేశ్వర్లు,బుద్దా రామకృష్ణ, వై.శ్రీనివాసరావు, పురుషోత్తం రెడ్డి,హెచ్ డబ్ల్యూయుఓ ఫోరమ్ అధ్యక్షులు రుక్మరావు మెడికల్ ఫోరమ్ హబీబ్ ,ఫోరంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర

## పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం టౌన్, కెరటం బ్యూరో**

టీఎస్ సీపీఎస్ ఈయూ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ మరియు కల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయాల లో పెన్షన్ సంకల్ప రథయాత్ర గోడపత్రిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రములోని లక్షా ఎనభై వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగిస్తున్న సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ టీఎస్ సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో రాష్ట్రం లోని 33 జిల్లాల గుండా రథయాత్ర చేయనున్నట్లు తెలిపారు.ఆగస్ట్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ పోరాటానికి రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మద్దతు ప్రకటించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసేవరకు టీఎస్ సీపీఎస్ ఈయూ పోరాడుతుందని అన్నారు. నేటి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాయల కరుణాకర్,జిల్లా గౌరవ అధ్యక్షురాలు సరిత మరియు వివిధ డిపార్ట్మెంట్‌లకు చెందిన సీపీఎస్ బాధ్యులు యరమళ్ళ శ్రీనివాసరావు, బంగారయ్య,జిలానీ, నెల్లూరి రవి కుమార్, కుమార్, లవన్ కుమార్, రత్నం, జానీ, భాగం పవన్, వజీరుద్దీన్, సమీ, కొండల్ రావ్, శ్రీనివాస్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులకు అండగా ఉంటాం

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిగా అండదండగా ఉంటామని, సమ్మె విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని ప్రజా సంఘాల జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ నాగేశ్వరరావు తెలియజేశారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం గజ్జల వెంకటయ్య భవనం ముందు గ్రామపంచాయతీ వర్కర్లు నిర్వహిక దీక్ష కోసం వేసిన టెంట్ లో2వ రోజున వారికి సంఘీభావంగా డివైఎఫ్ఐ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వసుపొంగు వీరన్న అధ్యక్షతన జరిగిన సభలో షేక్ బషీరుద్దీన్, గొడవర్తి నాగేశ్వరావు లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ఆదివారానికి సెలవు దినం ప్రకటించాలని, పండగలకు ,జాతీయ పండుగలకు సెలవులు ఇవ్వాలని, 11వ పిఆర్సి ప్రకారం ప్రతి కార్మికులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

చనిపోయిన ప్రతి కార్మికుడికి దహన సంస్కారాల కోసం 30 వేల రూపాయలు, 5 లక్షల రూపాయలు ఇవ్వాలని , మల్టీపర్పస్ వర్కర్స్ విదానాన్ని రద్దు చేయాలని వారు అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ చేస్తున్న ఈ సమ్మెకు సంఘాలు మద్దతుగా ఉంటాయని అవసరమైతే ప్రత్యక్ష కార్యక్రమము పిలుపునిస్తామని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్, రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావు, బింగి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి, డివైఎఫ్ఐ నాయకులు ఉమేష్, కొమ్ము నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## లక్ష్మీ కార్తీకకి మెరుగైన వైద్యం అందించాలి

- లక్ష్మీ కార్తీక పరిస్థితిని భట్టికి వివరించిన వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోన ధని కుమార్
- లక్ష్మీ కార్తీకని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన జగ్గయ్యపేట పోలీసులు
- ఖమ్మం ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ తో మాట్లాడిన భట్టి
- పాపకి మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం వైద్యులకు సూచించిన సీఎల్పీ లీడర్ భట్టి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చిల్లకల్లులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మీ కార్తీకకి మెరుగైన వైద్యం అందించాలని, మధిర శాసనసభ్యులు సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం వైద్యులకు సూచించారు. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు రాధాకృష్ణ లీల మృతి చెందగా, ఐదేళ్ల లక్ష్మి కార్తీక గాయాలతో బయటపడ్డారు. ఖమ్మంలో వైద్య సేవలు పొందుతున్న లక్ష్మీ కార్తీకను మధిర కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోనా ధని కుమార్ పరామర్శించారు. వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోన ధని కుమార్ పాప ఆరోగ్యం పరిస్థితిని సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో, తక్షణమే మల్లు భట్టి విక్రమార్క స్పందించి లక్ష్మి కార్తీకకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట భట్టి పిఎ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు సిద్ధంశెట్టి సందీప్ ఉన్నారు.

